# యవ్వనస్థుల ప్రపంచం

జనవరి 2025



నా కొరకు నీవు ప్రయాసపడుచున్నందువలన నేను నిన్ను

# వెదకి వచ్చి ఆశీర్వదించెదను!




**నాకు ప్రియమైన యవ్వనస్థులకు,**
**యేసు క్రీస్తు యొక్క మధురమైన నామములో మీకు నా యొక్క నూతన సంవత్సర శుభాకాంక్షలు!**

యవ్వనస్థులైన మిమ్మల్ని యేసు క్రీస్తు మిక్కిలి ఎక్కువగా ప్రేమించుచున్నారు. ఈ యవ్వన ప్రాయములో మిమ్మల్ని వినియోగించెదను అని దేవుడు వాగ్దానము చేయుచున్నారు. దాని ప్రకారముగానే ప్రభువు ఒక ధృఢమైన సైన్యమును లేపుచున్నారు. 2024వ సంవత్సరము యేసు విడిపించుచున్నారు పరిచర్యతో కలిసి. సువార్త ప్రకటించుటకును, లక్షలకొలది గంటల సమయములు ప్రార్థించుటకును దేవుడు మిమ్మల్ని వినియోగించుటను తలంచి చూచుచున్నప్పుడు నా హృదయము మిక్కిలి సంతోషించుచున్నది. యేసు క్రీస్తు కూడ సంతోషించుచున్నారు. ఇంకా ఈ సంవత్సరములోను ఇంకా ఎక్కువ తీవ్రముగా పరిగెత్తుటకు మిమ్మల్ని అభినందించుచున్నాము.

యవ్వనస్థుల ప్రపంచం పత్రిక ద్వారా అందరు పాఠకులకు, రచనకర్తలకు, తర్జుమాదారులకు Ignitersలకు, ప్రార్థన బృందములో కలిసి ప్రార్థించ్చే అందరికి మా యొక్క నూతన సంవత్సర శుభాకాంక్షలు!



# ప్రధానద్వారము

**నాకు ప్రియమైన యవ్వనస్థులకు, యేసు క్రీస్తు యొక్క నామములో నా యొక్క ప్రియమైన శుభాకాంక్షలు!**

దేవుని కృపచేత 2024వ సంవత్సరము దేవుడు వాగ్దానము చేసినట్లుగా సమస్త కీడులకు మిమ్మల్ని తప్పించి కాపాడి, తన యొక్క రాజ్యపు పనిని చేయుటకు మిమ్మల్ని ఉత్సాహపరచి వినియోగించినందువలన దేవుడిని స్తోత్రించుచున్నాను.

ఈ సంవత్సరము కూడ దేవుడు మిమ్మల్ని ప్రత్యేకంగా ఆశీర్వదించి వినియోగించబోవుచున్నాడు. **నేను నీ వద్దకు వచ్చి నిన్ను ఆశీర్వదించెదను** (నిర్గమ. 20:24) అని ఆయన మీకు వాగ్దానము చేయుచున్నారు. ఎందుకు మిమ్మల్ని ఆశీర్వదించుచున్నారు! మీరు ఆయన యొక్క నామమును అహర్నిశలు, భయములేకుండ ఎటువంటి స్వార్థము లేకుండా జ్ఞాపకార్థముగాఉంచుకొనుటవలన, ఆయన మీ వద్దకు వచ్చి, మిమ్మల్ని ఆశీర్వదించును.

ఈ సంవత్సరము ప్రారంభములోనే మీ యొక్క పరుగు వేగముగా ఉండవలెను. మీరే ఉజ్జీవమును తీవ్రముగా వ్యాపింపజేయవలెను. దేవుని యొక్క నామము అన్ని మూలలను తీవ్రముగా స్థాపించబడవలెను. ఎక్కడైతే ఆయన యొక్క నామమును మీరు జ్ఞాపకార్థముగానుంచుచున్నారో, అనగా సువార్త అయినటువంటి యేసయ్యా యొక్క ప్రేమను ప్రకటించి, ఇంకా సువార్త పత్రికలను ఇచ్చి, ఇంకా మీ యొక్క ప్రార్థనను తీవ్రతరముచేసి, ప్రార్థన బృందములుగా మీరు ప్రార్థించుచున్నారో, ఆ స్థలములో దేవుడు వచ్చి, వారి యొక్క వేదనను మార్చును, కన్నీటిని తుడచును, ప్రజలకు అద్భుతము చేయును.

ఇక మీరు సువార్తను ప్రకటించు స్థలములో ఆయన యొక్క నామము హెచ్చించబడుటవల్ల, అద్భుతములును సూచనలు తీవ్రముగా జరుగును. దేవుడు వాగ్దానము చేసినట్లు ఆది అపోస్తలుల కాలము మరల స్థాపించబడినది. దేవుడు అపోస్తలులను బలపరచి ఉపయోగించినట్లు, మిమ్మల్ని కూడ ఉపయోగించును.

**ఇక మీ యొక్క ప్రార్థనను తీవ్రతరము చేయవలెను!**

**ఇక ధృఢముగా సువార్తను ప్రకటించవలెను!**

**నా దేశములో ఉజ్జీవమును చూచువరకు విశ్రాంతితీసుకోను అని, యేసయ్యా యొక్క శిష్యునిగా పనిచేయవలెను!!**

క్రీస్తు పరిచర్యలో
మోహన్ సి.లాజరస్





JESUS REDEEMS MINISTRIES

యేసు విడిపించుచున్నాడు పరిచర్య

# దర్శనం

JESUS REDEEMS MINISTRIES

50 CRORE GOSPEL
5 CRORE SOULS
VISION 2030

| దర్శనం | కార్యాచరణ |
|---|---|
| 50 కోట్లమందికి సువార్త | 5 కోట్లమంది ప్రజల ఆదాయము |

## 10 కోట్లమంది ప్రజల ఆదాయము

| దర్శనం | కార్యాచరణ |
|---|---|
| 10 కోట్లమందికి సువార్త | 1 కోట్లమంది ప్రజల ఆదాయము |

### 10 కోట్లమంది ప్రజల ఆదాయము

**10** కోట్లమంది యవ్వనస్థులకు సువార్తను ప్రకటించి ఒక కోటి మంది యవ్వనస్థులను రక్షింపజేయునట్లు దేవుడు ఇచ్చిన దర్శనముచొప్పున, గడచిన **2024**వ సంవత్సరము **35,03,655** యవ్వనస్థులకు సువార్త ప్రకటించుటలో, **30,000** మంది యవ్వనస్థులు యేసయ్యను స్వంత రక్షకునిగా అంగీకరించారు. ఒక కోటి ప్రజలకు ఒక కోటి గంట సేపు ప్రార్థించవలెను అనే నిర్ణయము చొప్పున ప్రతిరోజు ½ సేపు ప్రార్థించుటకు ప్రార్థన కార్డును, ప్రార్థనబృందము, **Igniters Fellowship** అని పలురకాలైనటువంటి ప్రార్థనలు చేయబడినది. దాని ఫలితముగా **7,13,152** గంటల సమయము ప్రార్థించి ముగించుటకు దేవుడు కృపను అనుగ్రహించారు. **2024**వ సంవత్సరము పరిచర్యను చక్కగా చేసి ముగించుటకు సహకరించిన దేవునికే మహిమ కలుగునుగాక!










# ఉజ్జీవమును వ్యాప్తి చేయువారి శిబిరము





యేసు విడిపించుచున్నాడు పరిచర్యకు ప్రభువు అనుగ్రహించిన దర్శనము చొప్పున యవ్వనస్థుల కొరకు ఉజ్జీవమును వ్యాప్తి చేయు శిబిరము **2021**వ సంవత్సరము నుంచి నిర్వహించబడుచున్నది. ఇందులో తమిళనాడు, ఆంధ్రా – తెలంగాణ, కర్ణాటక, ఈశాన్య రాష్ట్రాలలో ఈశాన్య రాష్ట్రాలలో, తూర్పు భారతదేశ రాష్ట్రాలనుంచి సుమారు **13,000**కన్నా ఎక్కువమంది యవ్వనస్థులు దేవుని యొక్క గుడారము, నాలుమావడికి రప్పించబడ్డారు. ఇందులో కలుసుకున్న అందరు ఉజ్జీవ జ్వాలను తమ యొక్క రాష్ట్రములకు మోసుకొని వెళ్ళారు. ఈ సంవత్సరము **(2024)** మే నెల 3,4,5 తేదీలలో తమిళనాడులో గల యవ్వనస్థులకొరకు **4**వ **batch** జరిగినదాంట్లో సుమారు **1093** యవ్వనస్థులు కలుసుకొని ఉజ్జీవ జ్వాలను పొందుకొని, క్రొత్త అభిషేకముతో తిరిగి వెళ్లి తమ పట్టణములలోను, గ్రామములలో తీవ్రముగా సువార్తను ప్రకటించుటకు ప్రారంభించారు.













# వేచియుండుట యొక్క అవశ్యకత!!!



**క్రైస్తవ కుటుంబములో సంఘములోని భోధకుని కుమారునిగా జన్మించి చిన్నవయస్సునుంచే దేవుని భక్తియందు పెంచబడినప్పటికి, యవ్వనప్రాయములో క్రికెట్టుకు బానిసయ్యైనప్పుడు, దేవుని ద్వారా విభజించబడి అనేక పాటలను దేవుని వద్దనుంచి పొందుకొని, నేడు పాటలు ఆరాధన ద్వారా ప్రభువు యొక్క నామమును హెచ్చించుచున్న బోదకుడు బెన్నట్ క్రిస్టాఫర్ గారితో ఒక ముఖాముఖి.**

## మీ గురించి మీ చిన్ననాటి ప్రాయమును గురించి చెప్పండి?

నేను కోయంబత్తూరు జిల్లాలో క్రైస్తవ కుటుంబములో ఒక సంఘ బోధకునికి కుమారునిగా జన్మించాను. మా కుటుంబములో, నాన్న, అమ్మా నేను మరియు తమ్ముడు. నేను 1½ ఏండ్ల చిన్నవానిగా ఉన్నప్పుడు, ఒక సారి పాలు త్రాగునప్పుడు నాసియందు పాలు ఎక్కి ముక్కులోను నోటిలోను బయట వచ్చి నా యొక్క ఊపిరి ఆగిపోయినది. అయిదు నిమిషములు పూర్తిగా ఊపిరి లేకుండా ఉన్నాను. ఆ అయిదు నిమిషములో నా అమ్మా "నా కుమారునికి జీవమునిచ్చినట్లయితే అతనిని పరిచర్యకు అప్పగిస్తాను" అని ప్రార్థించినప్పుడు ప్రభువు కృపతో నాకు జీవమును అనుగ్రహించారు. అప్పటినుంచి నేను పరిచర్యకొరకు అప్పగించబడి పెంచబడ్డాను. నేను చిన్నవయస్సునుంచే చర్చ్ campusలోనే ఎదిగాను. ఆ campusనందు ఒక orphanage ఉండేది, అందులో 35 మంది బాలలు ఉన్నారు. వారితో కలిసే ఆట్లాడేవాడిని. ఇలా నా యొక్క బాల్యప్రాయము సంఘములోను నా స్నేహితులతోను మిక్కిలి సంతోషముగా ఉండినది. నేను



బోధకుని కుమారుడు అయినందువలన దేవుని భక్తియందు ఎక్కువగా పెంచబడ్డాను.

### పరిచర్యకు అప్పగించబడిన మీరు చిన్నవయస్సులో ఎలా చదివారు?

చిన్నవయస్సునుంచే బాగా చదివేవాడిని. తరగతిలో ప్రథమ విద్యార్థిగా ఉండేవాడిని. నా కన్నవారు నన్ను పరిచర్యకు అప్పగించినందువలన నేను బాగా చదివి ఏదైన ఉద్యోగమునకు వెళ్ళిపోతాను అని భయపడి నన్ను ఎల్లప్పుడు ప్రశంసించరు. 100 మార్కులు సాధించినను ఎటువంటి ప్రశంస లభించదు. ఇందువలన నాకు progress reportను కన్నవారివద్ద చూపించుటకు ఇష్టం ఉండదు. Appreciation లేనందువలన నాకు మిక్కిలి వేదనకరముగా ఉండేది. అయినను ప్రభువు యొక్క కృపచేత చదువును బాగా కొనసాగించి చదివేవాడిని. ప్రభువు నా యొక్క చదువును ఆశీర్వదించారు.


### మీరు bright studentగా ఉండికూడా కన్నవారి వద్ద ప్రశంసలు లభించనందువలన ఏమి చేశారు?

ఆ సమయములో నా యొక్క శ్రద్ధ క్రికెట్ క్రీడ మీద మళ్లినది. నేను బాగా క్రికెట్ ఆట్లాడతాను అని తెలుసుకున్నాను. ఆ క్రీడ మీద ఉండిన హద్దులేని శ్రద్ధవలన ఒక పిచ్చివాని వలె నడుచుకునే వాడిని. Batతోపాటె నిద్రపోయేవాడిని. అంగడికి కూడ batతోపాటే వెళ్లేవాడిని. సచిన్ టెండుల్కర్ మీద పిచ్చి. ఆయనను ఎవరైన ఏదైన తప్పుగా మాట్లాడినట్లయితే కొట్టే స్థాయికి వెళ్ళేవాడిని. ఆ విధమైన ఒక పిచ్చి. నేను అలా ఉండినప్పుడు నా కన్నవారు నన్ను గురించి 'ఇతను పరిచర్యను వదిలి తొలగిపోవును' అని మిక్కిలి భయపడ్డారు. నాకు 15 సంవత్సరాలుగా ఉండినప్పుడు నేను బాగా క్రికెట్ ఆట్లాడుటను చూసి అందరు నన్ను క్రికెట్ చేరమని నా కన్నవారి వద్ద చెప్పారు. దీనిని వినిన నా తండ్రిగారు నన్ను భయంకరంగా కొట్టారు. అప్పుడు మంచము మీద గుద్దుకొని కనురెప్పల మీద ఒక గీత ఏర్పడినది. ఆ గాయము ఇప్పుడు కూడ ఉంది. "ఈ ప్రపంచములో వేరే ఏదైనను నీ వద్ద అడగలేదు నీవు పరిచర్య చేయవలెను" అనే నా యొక్క కోరిక అని నా తండ్రిగారు నా వద్ద మాటమాటికి చెప్పేవారు. అది నా జీవితముకొరకైన దేవుని యొక్క చిత్తమైనందువలన నా యొక్క కన్నవారు అందులో మిక్కిలి శ్రద్ధవహించారు.

### క్రికెట్ మాత్రమే జీవితము అనుకున్న మీకు ఎప్పుడు పరిచర్య మీద ఒక దాహము కలిగినది?

నేను పదవ తరగతి చదివేటప్పుడే నాకు పరిచర్యను గురించి, సంఘమును గురించి ఒక భారం కలిగినది. మనుష్యులకొరకు పరిచర్య చేసే అందరిని చూసి ఒక విరక్తి కలిగినది. "ప్రభువు కొరకు నిలుచుటకొరకు అని ఒక మనిషి కావాలి; ప్రభువు పక్షమున ఎవరు నిలిచెదరు? దేనిని కోల్పోయినను అవకాశములు కోల్పోయినను ప్రభువు వైపు నిలుచుట కొరకు మనిషి కావాలి; అది ఎందుకు నేనుగా ఉండకూడదు?" అనే సంకల్పము ప్రభువు నాలో ప్రేరేపిస్తూనే ఉండేవారు. ఆ కాలక్రమమే నా ఆత్మీయ మరియు పరిచర్య జీవితమునకు పునాదిరాయిగా స్థిరపడింది.

### ఓకే pastor! పరిచర్యను గురించి భారము కలుగుటకు, ఎప్పుడు మీరు మొట్టమొదటి సారిగా పాటలు వ్రాయుటకు ప్రారంభించారు? పాటలు వ్రాసే కృప ఎలా కలిగినది?



నాకు ఒక 15 సంవత్సరములు ఉండేటప్పుడు మా సంఘమునకు ఒక బోధకులు వచ్చి "మీకు వ్యతిరేకముగాను మీ పరలోకమునకు వ్యతిరేకముగాను నేను పాపము చేసాను" అనే వాక్యమును ఆధారము చేసుకొని ప్రసంగం చేసారు. నేను సంఘమును ముగించి ఇంటికి వెళ్ళే మార్గములో నన్ను దేవుని ప్రసన్నత



ఆవహించుటను నేను గ్రహించాను. ఆ వాక్యము రాగముతో పాటగా వచ్చినది. అప్పుడే నేను ఇంటికి వెళ్ళి కూర్చొని ప్రభువు నా మనస్సులో వేసిన విత్తనమును ఒక నోటులో వ్రాసాను. రాగం మరచిపోకుండా ఉండుటకు ఒక 100 సార్లు దానిని పాడియుంటాను. అదే ప్రభువు నాకు అనుగ్రహించిన మొదటి పాట. 15 వయస్సు నుంచి ప్రభువు నాకు అనేక పాటలను ఇచ్చుచు వచ్చారు. నాకు 18 వయస్సు వచ్చేటప్పుడు కృపగా ప్రభువు నాకు 20కన్నా ఎక్కువైన పాటలను ఇచ్చియున్నారు. అందువలన నేను "నేను పాటలను వ్రాయుట లేదు నేను పొందుకొనుచున్నాను" అని నేను చెప్పుచున్నాను. దేవుని ప్రసన్నతలో ఉండేటప్పుడు ఎవరో నా యొక్క మనస్సులో మాటలను రాగములను వేయుచున్నట్లుగా ఉండును. నేను స్వంతముగా పాట వ్రాసేది లేదు. నేను ప్రభువు వద్దనుంచి పొందుకొనుచున్నాను. పలుమార్లు నేనుగా పలు పాటలను వ్రాయుటకు ప్రయత్నించి నా ద్వారా స్వంతముగా వ్రాయుటకు కుదరదు. అలా ఉండేటప్పుడే నేను పాటలను వ్రాసియున్నాను అని ఎలా నేను చెప్పుటకు సాధ్యపడుతుంది?

**సరే పాస్టర్, ఈ మధ్యకాలములో విడుదలయిన "మీ నామము హెచ్చింపచవలెను" అనే పాట "ఆయన నామము యేసు క్రీస్తు" అనే పాట రెండూ ప్రభువు యొక్క నామమును హెచ్చించుచున్నట్లుగా అమర్చబడియున్నది. ఈ పాటల నేపథ్యం గురించి చెప్పగలరా?**

'మీ నామము హెచ్చించబడవలెను' అనే పాట నేరుగా అదే వాక్యములు నాకు రాలేదు. ఆ పాటలో గల హల్లేలూయ chorusయొక్క రాగమే నాకు మొదటగా లభించింది. అది కూడా 'పరిశుద్ధాత్ముడా పరిశుద్ధాత్ముడా' అనే మాటే నాకు లభించింది. ఆ chorusను మాత్రము అనేక కూటములలో పాడేటప్పుడు పలువురు క్రొత్తగా పరిశుద్ధాత్మ అభిషేకమును పొందుకొన్నారు. ఈ వాక్యములను మాత్రమే మరల మరల పాడుచుండేవాడిని. ఇలా ఒక రోజు ప్రార్థన సమయములో ఈ 'పరిశుద్ధాత్ముడా పరిశుద్ధాత్ముడా' అనే chorusను నేను పాడుచున్నప్పుడు ఆ వాక్యములు "పరిశుద్ధాత్ముడా పరిశుద్ధాత్ముడా" అని మారినది తరువాత "మీ నామము హెచ్చించవలెను" అనే క్రొత్త వాక్యములను రాగముతో దేవుడు అనుగ్రహించాడు. అది ఆ రోజు మొత్తం పాటగా అవతరించింది.

నేను ఎక్కడ ఉండినను, వాహనములో వెళ్ళేటప్పుడు వచ్చేటప్పుడు ఎల్లప్పుడు ప్రభువును స్తుతించి ఆరాధిస్తూ ఉండే ఒక అలవాటు నాకు కలదు. అలా ఆరాధించుచున్నప్పుడు అకస్మాత్తుగా ఒక క్రొత్త పాట ప్రభువు నాకు అనుగ్రహించబోవుచున్నారు అంటే ఒక క్రొత్త దేవుని ప్రసన్నత నన్ను ఆవహించుకొనును. ఆ విధంగా ఒక రోజు నేను దేవుని యొక్క నామమును గురించి ఆలోచించి స్తుతించుచున్నప్పుడు "ఆయన నామము యేసు క్రీస్తు" అనే ఈ పాటను దేవుడు అనుగ్రహించారు. ఈ పాట ఏమి నేర్పించుచున్నది అంటే, ప్రతి ఒక్క వ్యాధికి ఒక్కొక్క మందు కలదు. ప్రతి సమస్యకు పలు దేవుళ్లను వెదకి వెళ్లే ఈ ప్రపంచములో అన్ని సమస్యలకు మన యొక్క అన్ని అవసరతకు అవసరమైన అంతమువరకు నాతో చేర్చుటకు శక్తిగల ఏకైక నామము, యేసు అనే నామము.


**మీ యొక్క వివాహ జీవితమును గురించి చెప్పండి?**



నాకు 2016వ సంవత్సరము సహోదరి. Percia Mothiతో వివాహము జరిగినది. మా వివాహము దేవుడు జీవించుచున్నాడు అనుటకు, అద్భుతమైన అవసరతలను తీర్చును అనేదానికి సాక్ష్యముగా ఉండినది. నా భార్య ఒక IT సంస్థలో HRగా ఉద్యోగము చేయుచున్నది. మాకు 2 కుమార్తెలు ఉన్నారు.






## యవ్వనస్థులకు ఏమి చెప్పదలచుకున్నారు?

యవ్వన ప్రాయములో అందరికి 'మనము అభివృద్ధి చెందవలెను, famous కావాలి అనే కోరిక ఉంటుంది. ఇది ఒక న్యాయమైన విషయమే. అది కూడా తలాంతులు ఉండేటప్పుడు అది మనలను మిక్కిలి తొందరపెట్టును. నా వద్ద సామర్థ్యము, తలాంతు, ధనమున్నది అని ప్రభువు యొక్క సలహా చొప్పున నేను కూడా 9 సంవత్సరములకు ముందుగా ఒక CD విడుదలచేశాను. ప్రార్థన చేసే దీనిని చేశాను. కాని ఇది దేవుని చిత్తమా, లేదా ఇది దేవుని యొక్క సమయమా అని దేవుని వద్ద అడుగకుండా చేశాను. దీని ఫలితముగా మూడు లక్షల రూపాయలు నాకు నష్టము కలిగినది. దీని తరువాత ప్రభువు ఎప్పుడైతే పాటలు విడుదల చేయమంటారో అప్పుడు మాత్రమే చేద్దాం అని వదిలివేశాను. అనేక రోజులు వేచియున్నాను. 2022వ సంవత్సరము చివరిలో పాటలు విడుదల చేయుటకు ఆజ్ఞాపించి ఒక్కొక్క పాటగా విడుదల చేయుటకు దేవుడు సహాయము చేశారు. అప్పుడే దేవుని యొక్క చిత్తమునకు సమయమునకు వేచియుండుటలో ఒక పెద్ద ప్రతిఫలము ఉన్నది అని నేను నేర్చుకొన్నాను.

యవ్వన బిడ్డలకు ఒక అన్నగా నా యొక్క జీవిత అనుభవము ద్వారా నేను చెప్పదలచుకున్నది ఏమనగా, ఎన్ని తలాంతులు ఉండినను, ఎంత ధనముండినను, ఎన్ని అవకాశములుండినను మీ యొక్క ఆహ్వానమును నెరవేర్చుటకు ప్రభువు యొక్క సమయము కొరకు వేచియుండుట మిక్కిలి అవసరము. నా యొక్క జీవితములో ఒక వేళ నన్ను ప్రభువు ఆహ్వానించుటకు ముందుగా నాకు నేనుగానే పరిచర్యకు వచ్చియుండినట్లయితే, అనేక తప్పుడైన సందేశములు ఇచ్చియుండేవాడిని. తప్పుడైన, లోతులైన సత్యము లేని పాటలను నేను విడుదల చేసియుండవచ్చును. నేను bible college ముగించి 14 సంవత్సరములు ప్రభువు నన్ను రూపొందించారు. దానిని తలంచుకొని నేను ప్రస్తుతం మిక్కిలి సంతోషించుచున్నాను. ఈ 14 సంవత్సరములు వ్యర్థము కాలేదు.

నాకు వివాహమయిన తరువాత కూడా నాకు సరైన పరిచర్య లేదు. కుటుంబమునకు ప్రతినెల ఇచ్చుటకు నా వద్ద డబ్బులుండేవి కాదు. నా భార్య దగ్గరనుంచి డబ్బు తీసుకొని ఖర్చుచేసేవాడిని. నా యొక్క ఈ పరిస్థితిని చూసి నన్ను హేళనగా మాట్లాడి అనేకులు నన్ను గాయపరచారు. కాని లేఖనములో పొందుపరచబడిన అహరోను కర్ర చిగురించిన సంఘటన నన్ను బాగా బలపరచినది. దేవుని సన్నిధిలో ఉంచబడిన 12 కర్రలలో ప్రభువు ఎన్నుకొనిన కర్ర, ఒకే రాత్రి చిగురించి, పూచి, కాయకాచి బాదము పండ్లను ఇచ్చినది. ఆ కర్రను ఎండతగిలే విధముగా పొలములో నాటి, నీరు పోసి, అది ఫలమిచ్చుటకు పది సంవత్సరములైనను వేచియుండవలెను అని మనుష్యుడు చెబుతాడు. కాని దేవుని సన్నిధిలో ఇవన్ని జరుగుటకు ఒక రాత్రి చాలును. ఈ ప్రకటన నాకు మిక్కిలి పెద్ద బలముగా ఉండినది. అనేక మనస్సు దెబ్బతగిలే మాటలను వినేటప్పుడు నేను విన్నప్పుడు ఈ సంఘటనను తలంచి ప్రభువు నందు నన్ను ధృఢపరచుకొనే వాడిని.

**చివరిగా యవ్వనస్థులకు నేను చెప్పుచున్నదేమనగా, ప్రభువు యొక్క సమయము కొరకు వేచియుండుడి. ఆయన యొక్క మార్గదర్శకము కొరకు వేచియుండుడి. మన దేవుడు సమస్తమును దానిదాని కాలములో చక్కగా చేయువాడు. మనకు ఎంత మాత్రము తలాంతులుండినను ప్రభువు ద్వారా మనము రూపొందించబడే సమయమే మిక్కిలి ఆవశ్యకమైన సమయమును. ఈ సమయమును ప్రభువు కూడా ఎదురు చూచుచున్నాడు. ఇంకొక ముఖ్యమైన విషయమును చెప్ప దలచుకున్నాను. ప్రభువు యొక్క పరిచర్య కొరకు మీరు వచ్చినట్లయితే ఏ మనుష్యుని మీరు నమ్మనవసరములేదు. ఏ మనుష్యుడు మిమ్మల్ని హెచ్చించవలెనన్న ఆవశ్యకత వారికి కూడ లేదు. ఆహ్వానించినవారు ప్రభువైన యెడల ఆయన మిమ్మల్ని నడిపించును.**

**ప్రభువును పట్టుకొనుడి!**
**ప్రభువు కొరకు వేచియుండుడి!!**
**ప్రభువు యొక్క సమయములో పనిచెయ్యండి!!!**

# యవ్వనస్థుల ఉజ్జీవ కూడిక



















యేసు విడిపించుచున్నాడు యవ్వనస్థుల పరిచర్య కొరకు దేవుడు అనుగ్రహించిన, "10 కోట్లమంది యవ్వనస్థులకు సువార్తను ప్రకటించి ఒక కోటి మంది యవ్వనస్థులను ప్రభువునందు నడిపించవలెను" అనే దర్శన ప్రణాళిక నెరవేర్చుటకు ప్రతి ఒక్క రాష్ట్రములోను ప్రార్థించే, సువార్తను ప్రకటించే యవ్వనస్థులను లేవనెత్తవలెనన్న దర్శనముతో యవ్వనస్థుల పరిచర్య పనిచేయుచున్నది. గడచిన 2024వ సంవత్సరము జనవరి నెల మొదలుకొని అక్టోబరు నెల వరకు తమిళనాడు పలు రాష్ట్రములలోను, ఆంధ్రా, కర్నాటక, తెలంగాణ, ఢిల్లీ, మహారాష్ట్ర రాష్ట్రములలో కొన్ని ప్రాంతములలో యవ్వనస్థుల కుడిక నిర్వహించుటకు దేవుడు కృపననుగ్రహించారు. ఈ కూడికలో సుమారు 8,930 యవ్వనస్థులు కలుసుకున్నారు. వచ్చియున్న ప్రతి ఒక్క యవ్వనస్థుడు ప్రార్థించుటకును, సువార్త ప్రకటించుటకును తమ్మును అప్పగించుకొనుటతో పాటు. సువార్త ప్రకటించుటకు 3 లక్షలకన్నా ఎక్కువ కరపత్రములను తీసుకొని వెళ్ళారు. దేవునికే మహిమ!







# వెతికి వచ్చి ఆశీర్వదించెదను!!



**యేసు క్రీస్తు మధురమైన నామములో,
మీ అందరికి నా ప్రియమైన నూతన సంవత్సర
శుభాకాంక్షలు!**

ఒక తండ్రి తన బిడ్డను భుజముల మీద మోసుకొని వెళ్ళేవిధంగా, గడచిన సంవత్సరము మొత్తము మనల్ని మోసుకొని వచ్చి, ఒక క్రొత్త సంవత్సరమును మనకందించిన ప్రభువుకు స్తోత్రము కలుగును గాక!

ప్రతి సంవత్సరము, మన 'యేసు విడిపించుచున్నాడు' పరిచర్య కొరకు వేచియుండి ప్రార్థించేటప్పుడు, ప్రభువు వాగ్దానములను ఇచ్చి ఆ వాగ్దానములను నేరవేర్చుచున్నాడు.

అదే విధంగా ఈ 2025 వ సంవత్సరము కొరకు వేచియుండి ప్రార్థించేటప్పుడు, **"నేను నా నామమును జ్ఞాపకార్థముగానుంచు ప్రతి స్థలములోను నీ యొద్దకు వచ్చి నిన్ను ఆశీర్వదించెదను."** (నిర్గమ.20:24) అని ప్రభువు వాగ్దానము చేశారు.

నాకు ప్రియమైన యవ్వన కుమారుడా(ర్తె) మీరు వ్యాపారము చేయుచుండినట్లయితే, ప్రభువు వచ్చి మీ యొక్క వ్యాపారమును ఆశీర్వదించును! లేదా ఉద్యోగము చేయుచుండినట్లయితే, ప్రభువు వచ్చి ఆ ఉద్యోగములో ఆశీర్వదించి హెచ్చించును! లేదా మీరు చదువుచుండినట్లయితే, మీరు చదువుచున్న స్థలములో ప్రభువు వచ్చి, చదువులో మిమ్మల్ని ఆశీర్వదించును! లేదా పరిచర్య చేయుచుండినట్లయితే, ప్రభువు ఆ పరిచర్య స్థలమునకు వచ్చి మిమ్మల్ని ఆశీర్వదించి హెచ్చించును!



నాడు నాయినూరు వితంతువుకు అద్భుతము చేసి మరణించిన ఆమె యొక్క ఒకే కుమారుని జీవముతో లేపిన యేసు క్రీస్తుని గురించి. అక్కడున్న ప్రజలు "దేవుడు తన ప్రజలకు దర్శనమనుగ్రహించియున్నాడనియు..." (లూకా 7:16) అని మిక్కిలి ఆశ్చర్య పడి చెప్పారు. ఆయనను వెదకి వచ్చిన అందరు ఆయన వద్ద ఆశీర్వదమును పొందుకొన్నారు. అదే సమయమునందు, ఆయనే ప్రజలను వెదకి వెళ్ళి అద్భుతములను చేసి, వారిని సంతోషింపజేసిన అనేక సంఘటనలును పరిశుద్ధ గ్రంథములో వ్రాయబడియున్నది. అదే ప్రభువైన యేసు క్రీస్తు, నేడు తనను వెదకే ప్రజలను కలిసి వారికి అద్భుతములను చేయుచున్నాడు. నేడు ప్రభువు మిమ్మల్ని చూసి నా కుమారుడా(ర్తె), "నేనే నీ వద్దకు వచ్చి నిన్ను ఆశీర్వదించెదను!" అని చెప్పుచున్నాడు. ఇప్పుడు,

ప్రభువు మనల్ని కలిసి, ఏమేమి ఆశీర్వదించుచున్నారు అని కొంచెం ధ్యానించుదాం.

## రక్షణ అనే ఆశీర్వాదము!



‘యెరికో’ అనే ఒక పట్టణములో పన్నువసూలుదారులకు నాయకుడును, పెద్ద ఐశ్వర్యవంతుడుగా ఉండిన, ‘జక్కయ్య’ అనే ఒక మనిషిని యేసు క్రీస్తు కలిసారు. ఆయన ఒక ఆదాయపు పన్ను అధికారిగా ఉండినవారు. ప్రభుత్వ ఉద్యోగము! చేతి నిండా జీతము! ఆ పట్టణములో ఆయన ప్రసిద్ధిగాంచిన ఒక మనిషిగాను ఉన్నారు! కాని, ఆయన యొక్క హృదయములో ప్రశాంతతలేదు, ఆ పరిస్థితిలో, ఆయన యేసు క్రీస్తుని చూడవలెనని కోరారు. యేసు ఆయన వద్దకు వచ్చి ఆయనను కలిసారు.

అలా యేసు ఆయనను కలిసినప్పుడు, **“జక్కయ్యా త్వరగా దిగుము, నేడు నేను నీ యింటనుండవలసియున్నదని అతనితో చెప్పగా”** లూకా 19:5. ఆ మాటను విన్న జక్కయ్యకు నమ్మశక్యము కాలేదు. “ఈ పట్టణములో ఎవ్వరూ నన్ను ప్రేమించేది లేదు!” ఒక మనిషిగా కూడా ఎవ్వరు నన్ను మతించుట లేదు! ‘పాపియైన మనుష్యుడు అని చెప్పి అందరు నన్ను వెలివేసియున్నారు! కాని, మనిషిగా వచ్చియున్న ప్రభువు నాతో కూడ వచ్చి, నా ఇంటిలో బసచేయుబోవుచున్నాడా?” అని, జక్కయ్యకు ఒకటే ఆశ్చర్యము! నేను చెప్పినట్లుగా జక్కయ్య ఇంటికి వెళ్ళిన యేసు క్రీస్తు ఆయనను చూచి “నేడు ఈ యింటికి రక్షణ వచ్చియున్నది.” (లూకా 19:9) అని ఆయనను ఆశీర్వదించారు. పాప క్షమాపణయైన ఆ రక్షణయైనది ప్రభువు మనకనుగ్రహించే ఒక పెద్ద నిజమైన, శ్రేష్ఠమైన ఆశీర్వాదము! ఆ ఆశీర్వాదమును జక్కయ్యకు మాత్రమేకాదు, ఆయన యొక్క మొత్తము కుటుంబమునకు ప్రభువు అనుగ్రహించారు.

“నేను వచ్చి నిన్ను ఆశీర్వదించెదను!” అని చెప్పియున్న ప్రభువు, జక్కయ్యను కలిసి ‘రక్షణ’ అనే వెలకట్టలేని ఆశీర్వాదమును ఆయనకు అనుగ్రహించారు. ఆ ఆశీర్వాదము ఆయనకు ఎలా వచ్చినది?” అని ఆలోచించినట్లయితే అంతవరకు తనకు తన యొక్క కుటుంబమునకు అన్యాయముగా ఆస్తులను చేర్చుచుండిన జక్కయ్య మొట్టమొదటిసారిగా యేసు క్రీస్తు వద్ద “ప్రభువా, నా ఆస్తులలో పేదలకు ఇచ్చుచున్నాను, ఎవరివద్దనైన అన్యాయముగా నేను తీసినట్లయితే, దానిని నాలుగింతలుగా తిరిగి చెల్లించుచున్నాను” అని చెప్పారు. జక్కయ్య తన యొక్క తప్పును గ్రహించి, మారుమనస్సు పొంది, తన పాపమును అందరి ముందర ఒప్పుకొని, తన కార్యములను చక్కదిద్దిన వెంటనే ప్రభువు ఆ ఆశీర్వాదమును ప్రభువు ఆయనకు అనుగ్రహించారు.

నాకు ప్రియమైన కుమారుడా(ర్తె), ‘రక్షణ!’ అనే ఆశీర్వాదము సులభముగా రాదు. ఆ ఆశీర్వాదము మనకు రావలెనంటే, మన యొక్క పాపమును గురించిన గ్రహింపు, మారుమనస్సు మనకు ఉండవలెను. అంతేగాక, మన యొక్క జీవితములో చక్కదిద్దవలసిన విషయములను చక్కదిద్దినప్పుడు ప్రభువు అనుగ్రహించే ఆ వెలకట్టలేని రక్షణ సంతోషము, సమాధానము, సమస్త విధమైన ఆశీర్వాదము మనకు కలుగును!

## స్వస్థత అనే ఆశీర్వాదము!



**“యేసు పేతురింటిలో ప్రవేశించి, జ్వరముతో పడియున్న అతని అత్తను చూచి ఆమె చెయ్యిముట్టగా జ్వరమామెను విడిచెను; అంతట ఆమె లేచి ఆయనకు ఉపచారము చేయసాగెను”.** (మత్తయి 8:14,15) అని, పరిశుద్ధ గ్రంథములో వ్రాయబడియున్నది. పేతురు

ఇంటిలో ఉండిన ఆయన యొక్క అత్తగారు, జ్వరముచేత ప్రభావితమయ్యి మరణ శయ్యాలో ఉన్నారు. అప్పుడు యేసు క్రీస్తు ఆ యింటికి వచ్చి వారిని ముట్టినప్పుడు ఆ క్షణమందే ఆ జ్వరము తొలగిపోయినది!

చూడండి; మరణము సంభవించునేమో? అని తలంచి, మిక్కిలి దుఃఖముతోను భయముతోను ఉండిన పేతురు ఇంటిలో యేసు క్రీస్తు వచ్చి, ఆయన యొక్క అత్తగారి మరణ పడుకను మార్చివేసారు! అదే ప్రభువైన యేసు క్రీస్తే నేడు మిమ్మల్ని చూసి, "నేను నీ వద్దకు వచ్చి నిన్ను ఆశీర్వదించెదను" (నిర్గమ. 20:24) అని చెప్పుచున్నారు.

ఒకవేళ నేడు మీ కుటుంబములో ఎవరో ఒకరు తీరని వ్యాధిచేత ప్రభావితమయ్యి మరణ శయ్యాలో ఉండుటను తలంచి చింతించి, కలతచెందుచున్నారా? కలతచెందకుడి! యేసు క్రీస్తు వచ్చి స్వస్థతనిచ్చి, ఆశీర్వదించును, ఆయన ఆశీర్వదించవలెనంటే మీరు ఆయనను మీ ఇంటికి ఆహ్వానించవలెను. ఆయన ఇంటికి వచ్చినట్లయితే ఖచ్చితముగా ఆశీర్వదించును. ఆయన అనుగ్రహించే ఆశీర్వాదములలో ముఖ్యమైనది, మంచి స్వస్థత!

ప్రభువు నేడు మిమ్మల్ని చూచి, నా కుమారుడా(ర్తె) నీ ఇంటికి నిన్ను ఆశీర్వదించగోరుచున్నాను. నీవు నన్ను ఇష్టపడి అంగీకరించనట్లయితేనే నేను నీ ఇంటికి రాగలను నేను నీ ఇంటికి వచ్చుటకు సిద్ధముగానే ఉన్నాను" అనుచున్నారు".




ఇశ్రాయేలు దేశములో యెరూషలేములో సుమారు 2 మైలు దూరములో గల, 'బేతనియ' అనే ఒక గ్రామములో, 'మార్తా', 'మరియ' అనే 2 సోదరిలు ఉండేవారు. వారికి, 'లాజరు' అనే ఒక సహోదరుడు ఉండెను. వ్యాధిగ్రస్తుడైన లాజరు అకస్మాత్తుగా ఒక రోజు మరణించెను. అతనిని సమాధిచేసారు. తమ యొక్క ఒకే సహోదరుని కోల్పోయిన పరిస్థితిలో, ఆ సోదరిలిద్దరు మిక్కిలి దుఃఖముతో ఏడ్చుచున్నారు. లాజరు సమాధి చేయబడి 4 రోజులయిన తరువాతనే యేసు క్రీస్తు బేతనియకు వెళ్ళారు. యేసు క్రీస్తు వచ్చుచున్నారు అని మార్తా విని ఎదురుగా పరుగెత్తి వెళ్ళి ఆయనను కలుసుకొని "ప్రభువా, మీరు కొంచెం ముందుగా వచ్చినట్లయితే లాజరు మరణించేవాడుకదా! అతనిని సమాధి చేసి 4 రోజులయినదే!" అని చెప్పి, వేదనపడింది (లూకా 11:21,39). అదే విధంగా, మరియా కూడా యేసు క్రీస్తు వద్ద మొఱ్ఱపెట్టుకొని ఏడ్చెను (లూకా 11:28-32).

నాకు ప్రియమైన కుమారుడా(ర్తె), నేడు మీరు కూడ ఏదో ఒకటి కోల్పోయిన పరిస్థితిలో దుఃఖముతో ఏడ్చుచుండవచ్చును! దాని నిమిత్తముగా కలిగిన నిందలు, అవమానములు, అపహాస్యముల మధ్యలో



'అన్ని ముగిసిపోయినది, ఇక అంతే!' అనే పరిస్థితి మధ్యలో మీరు కన్నీరు కార్చుచుండవచ్చును! కలతచెందకుడి! మీ కన్నీటిని తుడిచి మిమ్మల్ని ఆశీర్వదించుటకు యేసు క్రీస్తు మీ ఇంటికి వచ్చును! మీరు ఉండే స్థలమునకు ఆయన వచ్చి మీకు అద్భుతము చేసి, మీ కుటుంబమును ఆశీర్వదించవలెనంటె, నేడు ఆయనను ఆహ్వానించి

అంగీకరించండి. ఆయనకు స్థానమివ్వండి, అప్పుడు ఆయన వచ్చి మీకు అద్భుతము చేయును.

నాడు మార్తా, మరియ యేసు క్రీస్తుని తమ యొక్క ఇంటికి ఆహ్వానించారు. అప్పుడు ఆయన ఆ ఆహ్వానమును ప్రేమతో అంగీకరించి, వారి యొక్క ఇంటికి వెళ్ళి, వారిని ఆశీర్వదించెను (లూకా 10:38). అదే విధంగా మీరు కూడా యేసు క్రీస్తు వద్ద, “ప్రభువా, నేను మీ యొక్క బిడ్డగా ఉండుటకు ఇష్టపడుచున్నాను. మీరు నా ఇంటికి వచ్చి మాతో కూడా ఉండి, మమ్మల్ని ఆశీర్వదించండి” అని చెప్పి ఆయనను ఆహ్వానించండి. అప్పుడు ప్రభువు వచ్చును.

నాకు ప్రియమైన కుమారుడా(ర్తె), ఆయన ఎటువంటి ఆశీర్వాదమునైన మనకు అనుగ్రహించగలరు. సమస్త విధమైన ఆశీర్వాదములు ఆయన వద్ద కలదు. ఆయన మీ వద్దకు వచ్చి ఆశీర్వదించుటకు సిద్ధముగానే ఉన్నారు. కాని, ఆయన మీ వద్ద ఒక విషయమును ఎదురుచూచుచున్నాడు. అది ఏమనగా, “నా నామమును జ్ఞాపకార్థముగానుంచు ప్రతి స్థలములోను నీయొద్దకు వచ్చి నిన్ను ఆశీర్వదించెదను” (నిర్గమ. 20:24) అని చెప్పుచున్నారు.

యేసు క్రీస్తు నామమును జ్ఞాపకార్థముగా నుంచుకొనవలెను అని ప్రభువు మీ వద్ద ఎదురుచూచుచున్నాడు. అందుకు మిమ్మల్ని అప్పగించుకొనెదరా? మీరు మిమ్మల్ని అప్పగించుకొనేటప్పుడు, ఆయన వచ్చి మిమ్మల్ని ఆశీర్వదించును. మీ యొక్క సమస్త విధములైన పాపములను, శాపములను, వ్యాధులను, కలతలను, అవమానములను, నిందలను మోసుకొని మిమ్మల్ని ఆశీర్వదించుట కొరకే ఆయన సిలువలో తనను బలిగా అప్పగించుకొన్నారు. కావున, ప్రభువు యొక్క నామమును మాత్రము విశ్వసించి, ఆయన యొక్క నామమును చెప్పి, ఆయనను స్తుతించి మహిమపరచండి. అనగా, ‘యేసు’ అనే ఆయన యొక్క నామమును ధృఢముగా పట్టుకొనండి. అప్పుడు ఖచ్చితంగా ఆయన మీ యొక్క జీవితములోనికి వచ్చి, మిమ్మల్నిఆశీర్వదించును!

యేసు విడిపించుచున్నాడు

ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!

**చిత్తూరులో**
D.No. 2-1016, 1st Floor,
Kamlambal Street,
Readspet,
Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
**Ph: 94877 34603.**

**హైదరాబాద్ లో**
No. 6-3-1090/C/4,
Rajbhavan Road,
Somajiguda,
Hyderabad - 500 082.
**Ph: 040-4202 4222 / 81060 72222 / 73309 72020**

**తిరుపతి లో**
D.No- 19/8/112/5, 3rd Floor,
Celect mobile shop building,
Opposite to 'Unlimited' showroom,
Hathiramji Colony,
Tirupathi – 517501
**Ph: 94889 38305**

**సికింద్రాబాదులో**
2nd Floor, Kiran Arcade,
100, S. D. Road,
Opp: Minarva Complex,
Secunderabad - 500 003,
Telangana State.
9177835305


**Timing: 9:00 A.M. to 7:00 P.M.**

దేశం కొరకు ప్రార్థన చేయండి,
అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.



మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు,
సహో. మోహన్ సి లాజరస్

# యవ్వనస్థుల ప్రపంచం పత్రిక



## హిందీ

యేసు విడిపించుచున్నాడు యవ్వనస్థుల ప్రపంచం ద్వారా 2009వ సంవత్సరం జూన్ నెల మొదలుకొని యవ్వనస్థుల ప్రపంచం అనే నెలవారి పత్రిక తమిళ భాషలో విడుదల చేయుటకు ప్రభువు కృపను అనుగ్రహించారు. ఇందులో యవ్వనస్థులకొరకైన ఉజ్జీవ సందేశం, అంతరంగమున మనస్సులో ఉండే ప్రశ్నలకు జవాబులు, ఇంకా ప్రభువునందు వేళ్ళూనుకొని ఎదుగుటకు అవసరమైన పలు సందేశములను పొందుపరచి అందించుచున్నాము. సుమారు 14 వేలకన్నా ఎక్కువమంది చందాదారులు ఇందులో సభ్యులుగా ఉన్నారు. ప్రతినెల 15 వేల నుంచి 17 వేల సంఖ్యవరకు ముద్రించబడి పంపిణీచేయుటకు దేవుని కృపను అనుగ్రహించుచున్నారు.

మన websiteలో (youth.jesusredeems.com) డౌన్‌లోడ్ చేసుకొని చదువుకునే పలు యవ్వనస్థులు ఈ పత్రిక ద్వారా పరిశుద్ధతలో బలపరచబడి ఉజ్జీవ దర్శనమును పొందుకొనియున్నారు. సగటుగా ప్రతి సంవత్సరము 10,000కన్నా ఎక్కువైన వారు డౌన్‌లోడ్ చేసుకొని చదువుకొని లబ్ధిపొందుచున్నారు.

## ఆంగ్లం

తమిళనాడు తప్ప ఇతర రాష్ట్రములు మరియు ఇతర రాష్ట్రములలో గల యవ్వనస్థులకు శిష్యులుగా లేవవలెను అనే దర్శనముతో గడచిన 2014వ సంవత్సరము ఏప్రిల్ నెల నుండి Youth Trends అనే ఆంగ్ల పత్రిక ప్రారంభించబడి సుమారు 3000 చందాదారులుగా తపాలు ద్వారా పంపిణీ చేయబడుచున్నది. Websiteలో సుమారు 6,000కన్నా ఎక్కువైన మంది ప్రతిసంవత్సరం డౌన్‌లోడ్ చేసుకొని చదువుకొని లబ్ధిపొందుచున్నారు. ఈ ఆంగ్ల పత్రిక ద్వారా ప్రపంచ దేశాలనుంచి చదివి లబ్ధిపొందే యవ్వనస్థులు ప్రభువు కొరకు తమ దేశములలో దేవుని సేవను చేయుచున్నారు.


## హిందీ

ఉత్తర రాష్ట్రాలలో గల యవ్వనస్థులు తమ ఆత్మీయ జీవితములో ఎదుగుటకు 2023వ సంవత్సరములో మొదటి హిందీ భాషలో websiteలో upload చేయబడినది. 2024వ సంవత్సరము జూలై నెల మొదలుకొని సుమారు 1600 కన్నా ఎక్కువైన పత్రికలు ముద్రించబడి తపాలు ద్వారా పంపబడుచున్నది. Websiteలో సుమారు 4,000కన్నా ఎక్కువైన మంది చదివి లబ్ధిపొందుచున్నారు. దీని ద్వారా ఉత్తర ఇండియాలో ఒక సైన్యము దేవుని కొరకు ధృఢముగా లేచుచున్నది.

## మళయాళం

మళయాళ భాష మాట్లాడే యవ్వనస్థుల కొరకు మళయాళములో 2023వ సంవత్సరము ఏప్రిల్ నెల మొదలుకొని websiteలో upload చేయబడుచున్నది. 2023వ సంవత్సరము ఆగష్టు నెల మొదలుకొని 1400 పత్రికలు ముద్రించబడి మళయాళ భాష మాట్లాడే యవ్వనస్థుల కొరకు పంపిణీ చేయబడుచున్నది.

























అంతేగాక తెలుగు, కన్నడ భాషలలో గడచిన 2023వ సంవత్సరము మార్చి నెల మొదలు వెబ్‌సైట్ ద్వార ప్రతినెల సుమారు 700కన్నా ఎక్కువైన వారు డౌన్‌లోడ్ చేసుకొని చదువుకొని లబ్దిపొందుచున్నారు.

దేవునికే మహిమ కలుగును గాక!

# పాఠశాల కళాశాల కూడికలు
















తమిళనాడులో పలు రాష్ట్రములలోను, ఆంధ్రా మరియు కర్ణాటకలో గల పాఠశాల కళాశాలలో గల విద్యార్థులకు యేసయ్య యొక్క ప్రేమను పంచుటతో పాటు, విద్య యొక్క ఆవశ్యకతను గురించి చెప్పి అపనమ్మకముగల విద్యార్థులకు నూతన నమ్మకమును కలిగించి ప్రోత్సహించుటకును, దేవుడు కృపననుగ్రహించారు. ఈ కూడిక ద్వారా సుమారు **48,046** విద్యార్థులకు యేసయ్య యొక్క ప్రేమను పంచుటకు దేవుడు కృపననుగ్రహించారు.



# Revival IGNiTERS
# నెలవారి యవ్వనస్థుల కూడికలు

తమిళనాడు, ఆంధ్రా, తెలంగాణ, కర్ణాటక, పాండిచ్చేరి మరియు మహారాష్ట్రలో ప్రతినెల యవ్వనస్థుల నెలవారి కూడిక నిర్వహించబడి సుమారు **2,000**కన్నా ఎక్కువమంది యవ్వనస్థులు ప్రతినెల కలుసుకొని తమ యొక్క ప్రార్థన జీవితములోను, ఆత్మీయ జీవితములో ఎదుగుటతోపాటు, పరిచర్య చేసి అనేక ప్రజలను రక్షణలోనికి నడిపించుచున్నారు. వీరి ద్వారా **4124** గంటల సేపు ప్రార్థనలు చేయబడియున్నది.






# పరీక్ష వ్రాయు విద్యార్థులకొరకైన కూడిక








పరీక్ష వ్రాయు విద్యార్థుల కొరకైన **Achievers** కూడిక తమిళనాడులో పలు జిల్లాలలో నిర్వహించుటకు దేవుడు కృపననుగ్రహించారు. ఇందులో సుమారు **6241** విద్యార్థులు కలుసుకున్నారు. కలుసుకొన్నటువంటి విద్యార్థులలో **65%**మంది యేసయ్యను ఎరుగని వారు. భయముతో అపనమ్మకమైన పరిస్థితిలో ఆ విద్యార్థులు క్రొత్త నమ్మకమును పొందుకొని, భయము తొలగి నమ్మకముతో తిరిగి వెళ్ళారు.














ప్రతినెల చివరి ఆదివారము Revival Igniters Live యేసు విడిపించుచున్నాడు సామాజిక మాధ్యమము ద్వారా ప్రసారము చేయబడుచున్నాడుచున్నది. ఇందులో ప్రతినెల సుమారు 1,500 కన్నా ఎక్కువమంది యవ్వనస్థులు ప్రత్యక్షప్రసారములో కలుసుకొని లబ్దిపొందుచున్నారు.

ప్రతి అయిదవ ఆదివారము సామాజిక మాధ్యమాల ద్వారా అయిదు భాషలు మాట్లాడు యవ్వనస్థులకొరకు ఈ కార్యక్రమము ప్రసారముచేయబడుచున్నది. ఇందులో 500కన్నా ఎక్కువమంది యవ్వనస్థులు ప్రత్యక్షప్రసారములో పాల్గొని వారి రాష్ట్రరక్షణ కొరకును ఉజ్జీవముకొరకును ప్రార్థించుటతోపాటు, అనేకులు ప్రార్థించేవారిగాను లేపబడియున్నారు.

ఈ సంవత్సరము మొదలుకొని ప్రతి నెల అయిదవ ఆదివారము కన్నడ భాష మాట్లాడు ప్రజలకొరకు కన్నడ భాషలో ఈ కార్యక్రమము ప్రసారముచేయబడుచున్నది సుమారు 500 మంది కలిసి కర్ణాటక రాష్ట్రముయొక్క ఉజ్జీవము కొరకు ప్రార్థించుచున్నారు.







# యవ్వనస్థుల ప్రపంచం

## టెలివిజన్ కార్యక్రమము

గడచిన 2000వ సంవత్సరము మొదలుకొని యవ్వనస్థుల ప్రపంచం టెలివిజన్ కార్యక్రమము ప్రారంభించబడి ప్రస్తుతం ప్రతివారం శనివారం ఉదయం 6:30 గంటలకు సత్యం టీ.వీలో ప్రసారం చేయబడుచున్నది. ఇందులో సాక్ష్యములు, స్తుతి ఆరాధన, ప్రశ్న సమయం, ఊహా మార్గము, నిజమును తెలుసుకో వంటి కార్యక్రమముల ద్వారా యేసయ్య యొక్క ప్రేమను పంచుచున్నాము. ప్రతి వారం ప్రసారం చేయబడుచున్న క్రొత్త క్రొత్త కార్యక్రమముల ద్వారా అనేక యవ్వనస్థులు లబ్ధిపొందుచున్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా సుమారు 10 లక్షలకన్నా ఎక్కువైన మంది ఆశీర్వదించబడుచున్నారు. దేవునికే మహిమా!



















# ఇతర రాష్ట్ర పరిచర్యలు

## ఉత్తర ఇండియా పరిచర్యలు

దేవుని యొక్క నడిపింపుదల చొప్పున ఉత్తర ఇండియానుంచి 998 యవ్వనస్థులు (పంజాబ్, హర్యానా, చండీఘడ్, జమ్మూ, మధ్యప్రదేశం, హిమాచల్ ప్రదేశం, ఢిల్లీ) మరియు తూర్పు ఇండియానుంచి చత్తీస్ఘడ్, పశ్చిమబెంగాల్, బీహార్, ఝార్ఖండ్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, ఉత్తరాఖాండ్, మధ్యప్రదేశ్) **968** యవ్వనస్థులు తరలి వచ్చి ఉజ్జీవ అగ్నిని తమ యొక్క రాష్ట్రమునకు మొట్టమొదటగా తీసుకొనివెళ్ళారు. ఈ యవ్వనస్థులు తమ్మును అప్పగించుకొని దేవుని యొక్క ఉజ్జీవ పనిని ఇష్టముతో చేయుటకు అప్పగించుకున్నారు. వీరికి వెంబడించు పరిచర్య చేసినందువలన ఢిల్లీ మరియు ముంబై యవ్వనస్థుల కూడికలలో విస్తారమైన యవ్వనస్థులు వచ్చి దేవునిని ఆరాధించుటకును, దేవుని కొరకు పనిచేయుటకును **3,68,142** గంటల సేపు రాష్ట్రము యొక్క యవ్వనస్థులకొరకు ప్రార్థించియున్నారు.








## ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మంత్రిత్వ శాఖలు

ఉజ్జీవములో ముఖ్యపాత్ర వహించే ఆంధ్ర మరియు తెలంగాణ వంటి రెండు రాష్ట్రములనుంచి సుమారు 500కన్నా ఎక్కువమంది యవ్వనస్థులు నాలుమావడిలో ఉజ్జీవమును వ్యాప్తిచేయువారి శిబిరములో కలుసుకొని బలపరచబడ్డారు. దీని ఫలితముగా 2024వ సంవత్సరములో చిత్తూరు, పుత్తూరు, కుప్పం, తిరుపతి, హైదరాబాద్, తిరుపతి వంటి స్థలములలో సుమారు 1,21,274 మంది యేసయ్య యొక్క ప్రేమను సువార్తగా ప్రకటించుటకును, 15,499 గంటల సేపు ఉజ్జీవము కొరకు ప్రార్థించుటకును దేవుడు కృపను అనుగ్రహించారు. అంతేగాక చిత్తూరు, తిరుపతి మరియు హైదరాబాద్ వంటి పట్టణములలో యవ్వనస్థులకొరకైన నెలవారి వెంబడించు ప్రార్థన కూడికలు, హైదరాబాద్, నాగర్కర్నూలు, కుప్పం, చిత్తూరు వంటి స్థలములలో యవ్వనస్థులకొరకైన ప్రత్యేక ఉజ్జీవ కూడికలు నిర్వహించడమువలన సుమారు 1000 యవ్వనస్థులు పాలుపంచుకొని ఆశీర్వదించబడ్డారు.

## కేరళ పరిచర్యలు

కేరళ రాష్ట్రమునుంచి 600కన్నా ఎక్కువమంది యవ్వనస్థులు ఉజ్జీవ జ్వాలను వ్యాప్తిచేయువారి శిబిరములో పాలుపంచుకున్నారు. వారి ద్వారా ఈ ఉజ్జీవ జ్వాల వేగముగా వ్యాప్తిచెందుచున్నది. 2024వ సంవత్సరములో 1,75,103 మందికి సువార్త ప్రకటించుటమాత్రమేగాక 14,534 గంటల సేపు దేశము యొక్క ఉజ్జీవముకొరకు ప్రార్థించి యున్నారు. ప్రభువు ఇచ్చిన మాట చొప్పున దక్షిణాది రాష్ట్రములలో ఉజ్జీవము వ్యాప్తిచెందుటకు ప్రారంభించబడినది.

దేవునికే మహిమ!





# MOUNT SINAI 2024

## (యవ్వనస్థులకొరకైన ఒకరోజు ఉపవాస కూడిక)



యవ్వనస్థులు ప్రార్థించే ప్రార్థన వీరులుగా లేపవలెను అనే దర్శనముతో గడచిన
2010వ సంవత్సరము మొదలుకొని మౌంట్ సీనాయి అనే ఒక యవ్వనస్థుల
ఉపవాస కూడిక నిర్వహించబడుచున్నది. ప్రతి సంవత్సరము దీపావళి రోజున
వేలకొలది యవ్వనస్థులు కలుసుకొని దేశముకొరకును, దేశములో పెరుగుచున్న
పాపములకొరకును, దేశము ఉజ్జీవము పొందుకొనవలెను అని ఒకరోజు మొత్తము
ఉపవసించి ప్రార్థించుచున్నారు. ఈ సంవత్సరం దీపావళి రోజున తమిళనాడు,
ఆంధ్రా, పాండిచ్చేరి మరియు మహారాష్ట్ర అని 30 స్థలములలో ఈ కూడికను
నిర్వహించుటకు దేవుడు కృపను అనుగ్రహించారు. ఇందులో సుమారు 9903
యవ్వనస్థులు కలుసుకొని దేశము కొరకు బ్రతిమలాడి ప్రార్థించారు. యవ్వనస్థులు
దేవుని కొరకు పరిశుద్ధముగా జీవించుట ఎలా మరియు ఎలా ప్రభువు కొరకు లేచి
పరిచర్య చెయ్యవలెను అనే రెండు శీర్షికలలో సందేశములు అందించబడి.
విన్నటువంటి సత్యము చొప్పున యవ్వనస్థులు అందరు యేసయ్య కొరకు లేచి
తమ్మును అప్పగించుకొని, సువార్త ప్రకటిస్తాము అని సుమారు 2.5 లక్షల
కరపత్రములను తీసుకొని వెళ్ళి తీవ్రముగా ప్రకటించుటకు అప్పగించుకున్నారు.
దేవునికే మహిమ!




















# ప్రార్థించే హస్తముతో



1 ఇండియా మొత్తము మద్యపానము సేవించే అలవాటుకు బానిసయైన **16** కోట్లకు ఎక్కువైనవారు ఈ అలవాటునుంచి విడుదల పొందుకొనుటకు ప్రార్థించుదాం.

2 ఇండియాలో ముగ్గురిలో ఒకరు మద్యపానమునకు బానిసయైయున్నారు. వీరు విడుదలపొందుకొనుటకును, మద్యపానమును సేవించే అలవాటుగల **7.5%** మహిళలు విడుదలపొందుకొనుటకును ప్రార్థించుదాం.

3. ఇండియా మొత్తములో మద్యపానముచేత **30** లక్షలమంది, నిమిషమునకు **6** మంది మరణించుచున్నారు. ఈ మరణములు సంభవించకుండా ఆటంకపరచబడుటకు ప్రార్థించండి.

4. మద్యపాన మత్తుకు యవ్వనస్థుల యొక్క సంఖ్య అయిదు రెట్లుగా హెచ్చించబడియుండుట ఆటంకపరచబడునట్లును, యవ్వనస్థులలో అవగాహన కలుగుటకును ప్రార్థించుదాం.

5. ఇండియాలో **45%** మద్యపాన విక్రయము జరిగే నాలుగు రాష్ట్రములలో గల ముఖ్యమంత్రుల హృదయములలో ప్రభువు పెద్ద మార్పును తీసుకొని వచ్చుటకు ప్రార్థించుదాం.

6. ఇండియాలో ప్రతిరోజు **80** హత్యా దావాలు నమోదగుచున్నట్లుగాను, ఒక సంవత్సరములో **29** వేల **193** మంది హత్యకు గురయినట్లుగాను జాతీయ నేర విభాగ పర్యవేక్షణ తెలియజేసియున్నది. మన దేశము యొక్క ఈ పరిస్థితి పూర్తిగా మారునట్లు ప్రార్థించుదాం.

7. హత్యా దావాలలో ఎక్కువ మొత్తములో గడచిన సంవత్సరములో **3779** హత్యా కేసులు ప్రథమ స్థానములో ఉండే ఉత్తరప్రదేశం రాష్ట్రముయొక్క రక్షణ కొరకు ప్రార్థించుదాం.

8. ఇండియాలో హింస మరియు హత్యా సంఘటనలు తగ్గించబడునట్లును, హింస సంఘటనలు తగ్గుటకును ప్రార్థించుదాం.

9. యవ్వనస్థుల మధ్యలో హత్యా సంఘటనలు హెచ్చించబడి, భవిష్యత్తులో యవ్వనస్థులు ఒకరిని హత్యా చేసి తమ జీవితమును నాశనం చేసుకునే ఇటువంటి పరిస్థితి మార్చబడవలెనని ప్రార్థించుదాం.

10. హత్యాతలంపును ప్రేరేపించి మనుష్యుల యొక్క రక్తములను భూమి మీద చిందింపజేసే మోసకరమైన అపవిత్రాత్మలు బంధించబడుటకు ప్రార్థించుదాం.

11. మణిపూర్ రాష్ట్రములో హింసను ప్రేరేపించే దురాత్మలు బంధించబడుటకును, హింసలు వేళ్ళతో కూడ పెకిలింపబడుటకును ప్రార్థించుదాం.

12. హింస సంఘటనల వలన ఎటువంటి మరణములు నష్టములు రాకుండా ప్రజలు కాపాడబడునట్లు ప్రార్థించుదాం.

13. మణిపూర్ రాష్ట్రములో ముఖ్యమంత్రి మరియు ఇండియా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారిని ఈ హింసలకు పరిష్కారము చూపునట్లు మంచి నిర్ణయము తీసుకొనుటకు ప్రార్థించుదాం.

14. కుక్కీ మరియు మైదీ తెగ ప్రజల మధ్యలో ఉండే సంఘర్షణలు మరియు హింసాత్మక చర్యలు తొలగి సమాధానము కలుగునట్లు ప్రార్థించుదాం.

15. మణిపూర్ రాష్ట్రము ఉజ్జీవమునకు సిద్ధపరచబడుటకును, అక్కడుండే ప్రజలు యేసయ్యను రక్షకునిగా అంగీకరించుటకును ప్రార్థించుదాం.

16. మణిపూర్ రాష్ట్రము వంటి పరిస్థితి ఇతర ఏ రాష్ట్రమునకు కలుగకుండునట్లు దేవుని రక్షణకు అప్పగించి ప్రార్థించుదాం.

17. శీతాకాలంలో సరైన వస్త్రము, నివసించుటకు స్థలము లేకుండా కష్టపడే పిల్లలకు సహాయములను చేసే మంచి వ్యక్తులను దేవుడు లేపునట్లు ప్రార్థించుదాం.

18. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటివాటిలో మిక్కిలి మోసకరమైన సంక్షోభమును ఎదుర్కొనుచున్న కెనడా దేశములో ఆర్థికవ్యవస్థ ఆశీర్వదించబడుటకు ప్రార్థించుదాం.

19. పిల్లలకు అవసరమైన ఆహారమందించుటకు కుదరకుండా **25%** తల్లిదండ్రులు తమ ఆహారమును తగ్గించుకొనియున్నారు. ఆహార పదార్థముల యొక్క కొరత తొలగి ఆ దేశములో సమృద్ధి కలుగునట్లు ప్రార్థించుదాం.

20. కెనడాలో ఏర్పడియున్న ఆర్థిక సంక్షోభము చేత **25%** ప్రజల యొక్క అత్యవసరమైన అవసరతలు పూర్తిచేయబడుటకు, దేవుని హస్తము చాచునట్లు ప్రార్థించుదాం.

21. యేసయ్య మీద గల విశ్వాస కారణముచేత ఇండియాలో **34** కోట్లకన్నా ఎక్కువమంది క్రైస్తవులు హింసించబడుట ఆటంకపరచబడునట్లు ప్రార్థించుదాం.

22. ప్రపంచ స్థాయిలో ప్రతిరోజు **13** క్రైస్తవులు యేసయ్యను అంగీకరించి ఆయన యొక్క ప్రేమ మార్గములో నడుచుటవలన హత్య చేయబడుచున్నారు. ఇది ఆటంకపరచబడునట్లు ప్రార్థించండి.

23. క్రీస్తుని వెంబడించుటవలన ప్రతిరోజు హత్యకు గురయ్యే క్రైస్తవుల మీద దేవుని భద్రత కలుగునట్లు ప్రార్థించుదాం.

24. పిల్లల మధ్యలో హెచ్చించబడుచున్న హింసాత్మక తలంపులు మారుటకును, చిన్నారులు మారుమనస్సు పొందుటకును ప్రార్థించుదాం.

25. మన దేశములో సుమారు **4** లక్షల మంది బిక్షాటన చేస్తూ జీవిస్తున్నారు. పేదరికము కారణముచేత **3** లక్షల చిన్నారులు బిక్షాటన చేసే స్థితి మార్చబడుటకు ప్రార్థించుదాం.

26. చిన్నారులను బలాత్కారంగా తరలించి, వారి శరీర అవయవములను తీసుకొని అమ్మి ధనము సంపాదించు దొంగల చేతినుంచి చిన్నారులు కాపాడబడునట్లు ప్రార్థించుదాం.

27. దేశములో ప్రతి సంవత్సరం **1** కోటి కన్నా ఎక్కువమంది పిల్లలు గర్భములోనే చంపబడుచున్నారు. గర్భమునుంచి పిల్లలను దేవుడు కాపాడునట్లు ప్రార్థించుదాం.

28. మన దేశములో, పలు కారణములచేత పాఠశాలకు వెళ్ళి చదవకుండా ఉండే సుమారు **81** లక్షలమంది చిన్నారులు చదువుటకు ప్రభుత్వము మంచి ప్రణాళికలను అందించుటకు ప్రార్థించుదాం.

29. ఇండియాలో ఏదో ఒక మత్తుకు బానిసగ మారి, చిక్కుకొని బాధపడే సుమారు **85** లక్షల మంది చిన్నారులను దేవుడు ఆ బానిసత్వమునుంచి విడుదలచేయునట్లు ప్రార్థించుదాం.

30. మన దేశములో **49** లక్షలకన్నా ఎక్కువమంది బాలకార్మికులుగా ఉన్నారు. బాలకార్మికుల నివారణ చట్టమును ప్రభుత్వము ఇంకా బలోపేతము చేయుటకు ప్రార్థించుదాం.

31. ఇండియాలో పలు నేర చర్యలలో పాలుపంచుకొని, చెరశాలలో ఉండే **1,657** చిన్నారులు మారుమనస్సు పొంది తమ జీవితమును యేసయ్యకు అప్పగించుకొనుటకు ప్రార్థించుదాం.



# నూతనోత్సాహ శిబిరం











తమిళనాడులో గల యవ్వనస్థుల
కొరకు **4** విడతలుగా నిర్వహించబడిన ఉజ్జీవమును
రగిలించువారి శిబిరములో కలుసుకొనిన **Igniters**కు గడచిన 2024వ
సంవత్సరము మే నెల **30, 31** తేదీలలో 2 రోజులు నూతనోత్సాహ శిబిరము **(Refreshment camp) 2** రోజులు నిర్వహించబడిన. ఇందులో **1087 Igniters** కలుసుకొని, తాము పొందుకొనిన అభిషేకమును నవీకరించుకొని వెళ్ళారు. దేవుని ద్వారా ఆహ్వానించబడినవారు ఉజ్జీవములో పనిచేయుటకు క్రొత్త అభిషేకమును శక్తిని వరములను పొందుకొన్నారు. వీరి ద్వారా దేవుడు చేసిన అనేక అద్భుత సూచనలను వారు పంచుకున్నప్పుడు, ప్రభువు చేసిన వాగ్దానము చొప్పున ఆది అపొస్తలుల రోజులు మరల వచ్చినదానిని తలంచి దేవుని మహిమపరచాము.

